సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :35,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-.
గురువారం 19-02-2026

రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దిగ్విజయంగా నడపబడుచున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్‌లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449
సంచలన దినపత్రిక హంస కలం వార్త PRGI :T/TG/2026/0126/4786/1242

# కమిషనర్లు, జోనల్ కమిషనర్లు
# ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలి

- గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.
- మహారాష్ట్ర ప్రభుత్వం ముంబయిలో నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.
- హైదరాబాద్ ఇక 'నెట్ జీరో' సిటీ
- పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై రేవంత్ సమీక్ష
- అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలి
- బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు.




- అభివృద్ధి ప్రస్థానం – విద్య, సాగునీరు
- దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు.
- 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు.
- తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు.
- తెలంగాణలో పురపాలక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.
- "కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలి. పారిశుద్ధ్యం, రోడ్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి.

గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మహారాష్ట్ర ప్రభుత్వం ముంబయిలో నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్



## తెలంగాణ యువతకు ఉద్యోగాలు రావడం ఇష్టం లేదా?

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేసిన వ్యాఖ్యలు రైతులు, ఎగుమతి దారుల్లో అనవసర భయాందోళనలు కలిగించేందుకు చేసిన కుటిల ప్రయత్నమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.
- నెగిటివ్ రాజకీయాల ద్వారా దేశ పురోగతిని

వెనక్కి లాగేందుకు రాహుల్ కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. - మిగతా 2 లో



- ముంబైలో ద్వైపాక్షిక అంశాలపై మోదీ, మేక్రాన్ చర్చలు
- భారత్, ఫ్రాన్స్ సంబంధాలు

## ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లే హెలికాప్టర్ తయారుచేస్తాం

ప్రత్యేకమైనవి అన్న మోదీ

- ఫ్రాన్స్ భారత్‌కు దశాబ్దాలుగా వ్యూహాత్మక భాగస్వామి అని వెల్లడి
- ఇండియా, ఫ్రాన్స్ మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. వాణిజ్యం, రక్షణ, ఖనిజాలు, సాంకేతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంచుకోవాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ ఇండియా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు.

ఇండియా, ఫ్రాన్స్ మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. వాణిజ్యం, రక్షణ, ఖనిజాలు, సాంకేతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంచుకోవాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ ఇండియా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు మిగతా 2లో

## మా అభ్యర్థిని ఓ సీఐ తుపాకీతో బెదిరించాడు



- మున్సిపల్ ఎన్నికల మధ్య పొలిటికల్ హీట్ నెలకొంది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధికార పక్షం, పోలీసు తీరుపై మండిపడ్డారు.
- ఎన్నికల నామినేషన్ల విత్‌డ్రా సమయంలో తమ పార్టీ అభ్యర్థిని ఓ సీఐ తుపాకీతో బెదిరించారని ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.
- మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలవకుండా ఉండేందుకు పోలీసులను అడ్డు పెట్టుకుని అధికార పార్టీ కుట్రలు చేసిందని కూనంనేని ఆరోపించారు. - మిగతా 2 లో

## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది: కేటీఆర్

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలో భాగమే ఈ అరెస్ట్ అని ఆరోపణ
- అధికార పార్టీకి కొందరు పోలీసులు తొత్తులుగా మారారని విమర్శ
- సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్
- "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ




బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం

## బాల్క సుమన్ అరెస్ట్ ను ఖండించిన హరీశ్ రావు



- ⌘ కాంగ్రెస్ పార్టీ మురుగు రాజకీయాలు చేస్తోందన్న హరీశ్
- ⌘ చట్టాలను తుంగలో తొక్కుతోందని విమర్శ
- ⌘ ఛైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో ఆక్రమించుకుంటున్నారని మండిపాటు

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మురుగు రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ - మిగతా 2 లో

## ప్రస్తుతం నిర్మాతల పరిస్థితిపై దిల్ రాజు ఆసక్తికర వ్యాఖ్యలు



- నిర్మాత అంటే 'ఇచ్చేవాడు' అన్న దిల్ రాజు
- ఇచ్చిన వారిని శాసించే స్థాయిలో ఇప్పుడు పరిశ్రమ ఉందని వ్యాఖ్య
- అట్లూరి సమర్పణలో విలువలతో కూడిన చిత్రాన్ని నిర్మిస్తానని హామీ

నిర్మాతకు ఈరోజుల్లో విలువ లేదని ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు అన్నారు. నిర్మాత అంటే 'ఇచ్చేవాడు' అని, కానీ ఇప్పుడు - మిగతా 2 లో

# ప్రస్తుతం నిర్మాతల పరిస్థితిపై దిల్ రాజు ఆసక్తికర వ్యాఖ్యలు



ఇచ్చిన వారిని శాసించే స్థాయిలో పరిశ్రమ ఉందని అన్నారు. సీనియర్ ప్రొడ్యూసర్ అట్లూరి పూర్ణచంద్రరావుకు సంబంధించి ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తాను చిత్ర పరిశ్రమలోకి వచ్చిన తర్వాత పూర్ణచంద్రరావు కొన్ని సినిమాలనే నిర్మించారని అన్నారు. తన 'దిల్' చిత్రాన్ని హిందీలో తీస్తానని, హక్కుల గురించి పూర్ణచంద్రరావు తనను అడిగారని గుర్తు చేసుకున్నారు. ఆయన నిర్మిస్తానంటే హక్కులు ఉచితంగా ఇస్తానని చెప్పానని తెలిపారు. 87 చిత్రాలను నిర్మించిన అట్లూరి సమర్పణలో తాను ఒక సినిమాను నిర్మిస్తానని ప్రకటించారు. విలువలతో కూడిన చిత్రాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

## బాల్క సుమన్ అరెస్ట్ ను ఖండించిన హరీశ్ రావు



మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... క్యాతనపల్లిలో బీఆర్ఎస్‌కి పూర్తి మెజారిటీ వచ్చినా కాంగ్రెస్ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరును యావత్ తెలంగాణ అసహ్యించుకుంటోందని అన్నారు. అధికార బలం, ధన బలంతో చట్టాలను కాంగ్రెస్ తుంగలో తొక్కుతోందని విమర్శించారు. పోలీసులు కూడా అధికార పార్టీకి పూర్తిగా సహకరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక చర్యలను అడ్డుకున్నందుకు దళిత నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామని హరీశ్ రావు పేర్కొన్నారు. "జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్ కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు. అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదు" అని ఆయన మండిపడ్డారు. క్యాతనపల్లి, తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును కాంగ్రెస్ గౌరవించలేదని దుయ్యబట్టారు. చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని ఆరోపించారు. భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని విమర్శించారు.

## తెలంగాణ యువతకు ఉద్యోగాలు రావడం ఇష్టం లేదా?



భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేసిన వ్యాఖ్యలు రైతులు, ఎగుమతి దారుల్లో అనవసర భయాందోళనలు కలిగించేందుకు చేసిన కుటిల ప్రయత్నమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.నెగిటివ్ రాజకీయాల ద్వారా దేశ పురోగతిని వెనక్కి లాగేందుకు రాహుల్ కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. వాస్తవాలకు విరుద్ధంగా అన్నదాతలు, ఎగుమతిదారులను తప్పుదోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అంగీకరించరన్నారు. ఇప్పటివరకు వరుసగా 100 ఎన్నికల్లో పరాజయాల తర్వాత రాహుల్ గాంధీ నిరాశ, నిస్పృహలతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీపై ఉన్న వ్యతిరేకతను దేశంపై వ్యతిరేకతగా మలచుకున్నారని విమర్శించారు. అందుకే 11 ఏళ్లుగా దేశం సాధిస్తున్న ప్రగతిని చూసి జీర్ణించుకోలేక, అధికారం దక్కదన్న అసహనంతో దేశంలో అన్నదాతలను, ఎగుమతిదారులను రెచ్చగొట్టేందుకు విఫలయత్నం చేస్తున్నారు. వీటిని కూడా ప్రజలు తిప్పికొడతారన్నారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఇవాళ పోస్టు చేశారు.ప్రస్తుతం భారత్ రూ.4 లక్షల కోట్ల విలువైన వస్త్రాలను ఎగుమతి చేస్తోందని 38 అభివృద్ధి చెందిన దేశాల పరిధిలోని 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ద్వారా రూ.45 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ మార్కెట్‌కు అవకాశాలు ఏర్పడ్డాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 7 మెగా టెక్స్టైల్ పార్కులను అభివృద్ధి చేస్తోందని ఇందులో ఒకటి తెలంగాణలోని వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పేరుతో డెవలప్ అవుతోందన్నారు. అమెరికా, ఇతర దేశాలతో కుదురుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కారణంగా ఎగుమతులు గణనీయంగా పెరిగి, వేల సంఖ్యలో ఉద్యోగాల కల్పన జరుగుతుందని దీని వల్ల తెలంగాణకు కూడా పెద్ద మొత్తంలో లబ్ధిచేకూరనుందన్నారు. .రాహుల్ గాంధీ ఒకవైపు వస్త్ర పరిశ్రమ ఎగుమతిదారులను, మరోవైపు పత్తి డిమాండ్ తగ్గుతుందని రైతులను భయపెట్టేందుకు, వారిని ఆందోళనకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

## మా అభ్యర్థిని ఓ సీఐ తుపాకీతో బెదిరించాడు

మున్సిపల్ ఎన్నికల మధ్య పొలిటిలకల్ హీట్ నెలకొంది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధికార పక్షం, పోలీసు తీరుపై మండిపడ్డారు.ఎన్నికల నామినేషన్ల విత్‌డ్రా సమయంలో తమ పార్టీ అభ్యర్థిని ఓ సీఐ తుపాకీతో బెదిరించారని ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలవకుండా ఉండేందుకు పోలీసులను అడ్డు పెట్టుకుని అధికార పార్టీ కుట్రలు చేసిందని కూనంనేని ఆరోపించారు. ఎన్నికల్లో గెలవాలనుకుంటే ప్రజాస్వామికంగా గెలవాలి కానీ, పోలీసుల తుపాకులతో బెదిరించి అభ్యర్థులను ఉపసంహరింపజేయడం ఏ రకమైన రాజకీయని ప్రశ్నించారు. ఒక బాధ్యతాయుతమైన పోలీస్ అధికారి తన సర్వీస్ రివాల్వర్‌ను అభ్యర్థికి గురిపెట్టి నామినేషన్ విత్ డ్రా చేసుకోమనడం ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ అని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు పొత్తు విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, అభ్యర్థులను గన్ పెట్టి బెదిరించినా కూడా, ప్రస్తుత రాజకీయ సమీకరణాల దృష్ట్యా తాము కాంగ్రెస్‌తో ఒప్పందానికి రావాల్సి వచ్చిందని ఆయన క్లారిటీ ఇచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పదవిని చెరో రెండున్నరేళ్లు పంచుకోవాలని ఒప్పందం కుదిరినట్లు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు.

# మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది: కేటీఆర్



ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారు తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు. మొదటిపేజీ తరువాయి –

# కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలి



సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు.హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్(క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు.తెలంగాణలో పురపాలక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో ఈరోజు నిర్వహించిన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలి. పారిశుద్ధ్యం, రోడ్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులను సస్పెండ్ చేస్తాను" అని హెచ్చరించారు.నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ఒక రోజు శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట్ల పీపీపీ విధానంలో స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని చెప్పారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని... ప్రభుత్వ కార్యక్రమాలకు 10 శాతం బోర్డులు కేటాయించాలని అన్నారు. అనధికార బోర్డులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని సూచించారు. అన్ని పార్కుల వివరాలు సేకరించాలన్నారు.స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ (LPG) సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం, సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (GCCs) మన దేశంలో ఉన్నాయన్నారు.

మొదటిపేజీ తరువాయి –

# ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లే హెలికాప్టర్ తయారుచేస్తాం



ఇండియాలో పర్యటించారు ఇమ్మానుయేల్ మాక్రాన్. దాదాపు మూడు రోజుల పాటు ఇండియాకు ప్రత్యేక ఆహ్వానితుడిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రాండ్ వెల్కమ్ చెప్పింది మోడీ ప్రభుత్వం. ఇక ఇండియాలో అడుగుపెట్టిన ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్, ఇండియా అభివృద్ధిపై సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య దాదాపు 20కి పైగా ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్, మోడీ సర్కార్ మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. రఫేల్ యుద్ధ విమానాల నుంచి జలాంతర్గామి వరకు రెండు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఇమ్మానుయేల్ మాక్రాన్ ప్రకటన చేశారు. ఫ్రాన్స్ తో ఇండియా రక్షణ ఒప్పందాన్ని పదేళ్లకు పునరుద్ధరించేలా రెండు దేశాలు తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇక ఈ ఒప్పందాల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియా, ఫ్రాన్స్ సహకారంతో ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.డిజిటల్ సైన్స్, సాంకేతిక కేంద్రాన్ని, ఏరోనాటిక్స్ నైపుణ్యాలు పెంచడానికి జాతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. రక్షణ రంగంలో కూడా కీలక అడుగులు పడబోతున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఎయిర్ బస్, టాటా అధునాతన వ్యవస్థతో కలిసి హెచ్ 165 హెలికాప్టర్లను తయారు చేస్తామని మోడీ, ఇమ్మానుయేల్ మాక్రాన్ ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. అత్యంత ఎత్తైన ఎవరెస్టు శిఖరం ఎత్తులో విహరించే హెలికాప్టర్లను తయారు చేసి ప్రపంచ దేశాలకు విక్రయిస్తామని కూడా వెల్లడించారు.ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లగలిగే హెలికాప్టర్‌ను తయారుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ముంబైలోని లోక్ భవన్‌లో సమావేశమైన ప్రధాని మోడీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అంతకుముందు, కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్ బస్ హెచ్-125 హెలికాప్టర్ల తయారీ అసెంబ్లీ లైన్‌ను మోడీ, మేక్రాన్ కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు.ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ, భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవని అన్నారు. ఆ దేశం దశాబ్దాలుగా భారతదేశానికి వ్యూహాత్మక భాగస్వామిగా ఉందని అన్నారు. కాగా, మేక్రాన్ తన పర్యటనలో భాగంగా ఢిల్లీలో జరగనున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొననున్నారు. మేక్రాన్ నేటి నుంచి మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు.భారత్, ఫ్రాన్స్ సంబంధాల్లో నూతన శకానికి తెర లేచింది. అంతర్జాతీయంగా తీవ్ర అస్థిర పరిస్థితుల నేపథ్యంలో ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. వాటిని 'ప్రత్యేక ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యం'గా తీర్చిదిద్దుకోవాలని నిశ్చయించాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ప్రధాని నరేంద్ర మోదీ నడుమ జరిగిన చర్చల్లో ఈ మేరకు కీలక ఒప్పందం కుదిరింది. రక్షణ, వర్తకం మొదలుకుని అరుదైన ఖనిజాల దాకా అన్ని రంగాల్లోనూ పరస్పర సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవాలని నేతలు నిర్ణయించారు.మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్ వచ్?చన మాక్రాన్‌తో మంగళవారం సాయంత్రం మోదీ ముంబైలో సమావేశమయ్యారు. పలు అంశాలపై ఇరువురూ లోతుగా చర్చించారు. భారత్--ఫ్రాన్స్ ద్వైపాక్షిక బంధాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని తీర్మానించారు.

మొదటిపేజీ తరువాయి –

# రాజు..మంత్రి..యూటర్న్




ఫలితం పార్టీది, ఫలం రేవంత్‌రెడ్డిది అన్నట్టుగా ఉన్నది తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి. పార్టీలో సీనియర్ అయిన పీసీసీ అధ్యక్షుడి కన్నా ముఖ్యమంత్రి పెత్తనమే పార్టీపై సాగుతున్నది. సమష్టిగా కాకుండా తన ఆలోచనలనే ఆచరణలో పెట్టేలా రేవంత్ అందరికీ సూచనలు చేస్తున్నారు. సాధారణంగా స్థానిక ఎన్నికల ఫలితాలు పాలకపక్షం వైపే మొగ్గు చూపుతాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు విజయం లభిస్తే.. అది తన ఘనతే అన్నట్టుగా రేవంత్ మాటలు ఉంటున్నాయి. పార్టీ సీనియర్లకు ఈ విధానం మింగుడు పడకున్నా వారు ఊరుకోక తప్పడం లేదు. కొందరు మాత్రం బహిరంగ విమర్శలు చేస్తూ రేవంత్ వైఖరిని తప్పుబడుతున్నారు. తాను లేకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే లేదు అనే భావన రేవంత్‌రెడ్డిలో నిలువెల్లా ఆవహించింది. నిజానికి ఆ పార్టీ అధిష్ఠానం ఆయనను ముఖ్యమంత్రిని చేసింది తప్ప.. పార్టీని ఆయన గద్దెనెక్కించలేదు. కాంగ్రెస్‌ను గెలిపించడంలో రేవంత్‌రెడ్డి పడ్డ శ్రమ ఏమీ లేదు. పార్టీ సీనియర్లలో లేని దూకుడుతనం ఆపత్కాలంగా కాంగ్రెస్ అధిష్ఠానానికి అవసరమైంది. ఆయన పైపై విధేయత, ఏకపక్ష నిర్ణయాలు, కట్టుబాటును దాటే మాటలు, మొక్కుబడిగా కలవటాలు.. అన్నీ ఢిల్లీ పెద్దలకు ఇరకాటకంగానే ఉన్నది. ఈ మధ్య జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిచ్చాపాటి మాటలతో కూడిన ఒక వీడియో ప్రచారంలోకి వచ్చింది. పార్లమెంట్ భవనం ముందు యూపీకి చెందిన మరో కాంగ్రెస్ నేతతో ఆయన ఇలా అన్నట్లుగా అందులో ఉన్నది. 'ఆ హైదరాబాదీని రానివ్వకు. ఒక్కసారి వచ్చాడంటే తనతో పాటు మనలను కూడా నాశనం చేస్తాడు. అనే ఆయన మాటలు పత్రికల్లో పతాక శీర్షికలు అయ్యాయి. ఒక సీఎం స్థాయి మాటల్లా కాకుండా అవి ఓ సినిమా డైలాగులా ఉన్నాయి. 4 రోజుల తర్వాత రేవంత్‌రెడ్డి తన మాటలకు తానే కొత్త వివరణ ఇచ్చుకున్నారు. తన 'రాజు, మంత్రి' మాటలను వక్రీకరించారు. మేము పాలకులం కాదు.. సేవకులమని ఏనాడో చెప్పాను. నేను పాలకుడిగా ఎప్పుడూ ప్రవర్తించలేదు' అని కొత్త పలుకులు పలికారు. ఆయన మాటలు 'నేనే' నుంచి 'మేము'గా మారిపోయాయి. ఈ రెండు స్టేట్‌మెంట్ల మధ్య రోజుల వ్యవధిలో అంతర్గతంగా విమర్శలు రావచ్చు. సమష్టి కృషి అనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడక తప్పలేదు. రేవంత్‌రెడ్డి 'రాజు, మంత్రి' మాటలపై ఆ పార్టీలోని కొందరు గుంభనంగా ఉన్నా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాత్రం నోరు విప్పారు. 'కాంగ్రెస్ చరిత్రలో పార్టీని ఇలా ధిక్కరించి మాట్లాడినవారు లేరు. అధిష్ఠానం నిర్ణయం కన్నా ముందే ముఖ్యమంత్రిని లేదా ప్రధానమంత్రిని నేనే అని గతంలో ఎవరూ చెప్పలేదు' అన్నారాయన. చాలాకాలంగా రేవంత్‌రెడ్డిపై రాజగోపాల్‌రెడ్డి విరుచుకుపడుతున్నారు. రేవంత్‌ను అవుట్ సైడర్‌గానే పరిగణిస్తున్నట్టు ఆయన మాటలు ఉంటున్నాయి. కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారినే ముఖ్యమంత్రిగా ప్రకటించడం ఆనవాయితీ. కాంగ్రెస్ సంస్కృతికి భిన్నంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని ప్రకటించుకున్నారు. ఇప్పుడు ఎన్ని సవరణలు ఇచ్చుకునేందుకు ప్రయత్నించినప్పటికీ రేవంత్‌రెడ్డి మనసులోని మాటలనే బయట పెటుకున్నారనేది గ్రహించవచ్చు. రేవంత్ ఉద్దేశం కూడా ఇదే కావచ్చు. కానీ కాంగ్రెస్ రాజకీయాలను నిశితంగా గమనించే వారికి మాత్రం రేవంత్‌రెడ్డి తాజా వ్యాఖ్యలు ఆశ్చర్యపరచక మానవు. 'ఆయన తెలంగాణకు మాత్రమే నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగా లేదు. పార్టీలో కూడా ఆయనే రాజు.. ఆయనే మంత్రి అన్నట్టుగా మాటలు ఉన్నాయి' అని ఒక పత్రిక రాసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతాయని భావించడానికి ఇది సమయం కాదు. మున్సిపల్ ఫలితాలను దృష్టిలో పెట్టుకొని తాను 'రాజు.. మంత్రి' మాటలు అన్నానని రేవంత్ సవరణలో ఉన్నది. అయితే 2020లో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించిన ఫలితాల కన్నా ఇప్పుడు కాంగ్రెస్ ఒక మెట్టు కిందికే ఉన్నది. అప్పుడు బీఆర్ఎస్ 120 మున్సిపాలిటీల్లో 109, 10 కార్పొరేషన్లలో ఎనిమిదింట సంపూర్ణ ఆధిక్యతతో గెలిచింది. 77 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హంగ్ సమస్య రాలేదు. ఇప్పుడు కాంగ్రెస్ 66 మున్సిపాలిటీల్లో, 3 కార్పొరేషన్లలో మాత్రమే ఆధిక్యతతో విజయాన్ని సాధించింది. మరి రేవంత్‌రెడ్డి 'నేనే రాజు.. నేనే మంత్రి' అనే స్థాయి ఉత్సాహానికి వేరే కారణం ఉండొచ్చు. ఇప్పుడు ఎన్ని సవరణలు ఇచ్చుకునేందుకు ప్రయత్నించినప్పటికీ రేవంత్‌రెడ్డి తన మనసులోని మాటలనే బయట పెట్టుకున్నారని గ్రహించవచ్చు. ఆయన కోరుకునేది కూడా ఇదే కావచ్చు. కానీ కాంగ్రెస్ రాజకీయాలను నిశితంగా గమనించే వారికి మాత్రం రేవంత్‌రెడ్డి తాజా వ్యాఖ్యలు ఆశ్చర్యపరచక మానవు.

# బాల్క సుమన్ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై చెరగని ముద్ర - మాజీ మంత్రి కొప్పుల

**ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది - మాజీ మంత్రి కొప్పుల ప్రభుత్వాన్ని నిలదీస్తే కేసులతో బెదిరించడం ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనమా.. క్యాతనపల్లిలో కాంగ్రెస్ కాంగ్రెస్ దౌర్జన్యాలను అడ్డుకున్నందుకు మాజీ శాసనసభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్ ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పత్రికా ప్రకటన విడుదల చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పోలీసులు అధికార పార్టీకి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశచరిత్రలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదని, ఈ ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు జరగడం శోచనీయమన్నారు.కాంగ్రెస్ దౌర్జన్యాలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు , మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై చెరగని ముద్ర అని తెలిపారు క్యాతం పెల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజారిటీ లేకపోయినా బెదిరింపులు, దాడులకు పాల్పడుతూ అరెస్టు చేసి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని నిలదీస్తే కేసులతో బెదిరించడం ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనమా అని ప్రశ్నించారు..?" శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు, అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య నైతికతను పక్కన పెడుతున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన పేరుతో ప్రశ్నించే నాయకుల గొంతు నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని విస్మరించి, పోలీసు యంత్రాంగాన్ని ఆధారంగా చేసుకుని అహంకార ధోరణితో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు." "బాల్క సుమన్‌ను తక్షణమే నిర్బంధం నుంచి విడుదల చేసి, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా క్యాతన్‌పల్లి చైర్మన్ ఎన్నిక నిర్వహించే బాధ్యతను ఎన్నికల కమిషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు."

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

**మార్చి 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం**

**ఏప్రిల్ 1న శ్రీ సీతారాముల కల్యాణం**

**టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం**






**తిరుపతి / ఒంటిమిట్ట ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని టిటిడి జెఈవో శ్రీ వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో అధికారులతో కలిసి శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంటశాల, ముడి సరుకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలోను, యాగశాలలో మరమత్తు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాల్లో ఏ విధంగా అయితే శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకుంటున్నారో అదేవిధంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం సమీపంలో ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను పరిశీలించారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భక్తులకు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించే 17 కౌంటర్లు, ప్రవేశ, నిష్క్రమణ గేట్లను పరిశీలించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని వసతి సముదాయం వద్ద ఉన్న జల ప్రసాదమును వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కల్యాణ వేదికకు నలువైపులా పచ్చదనానికి ప్రాముఖ్యత ఇచ్చేలా తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు రోడ్డు ఇరువైపుల మొక్కలు పెంచాలని సూచించారు. కళ్యాణ వేదిక వద్ద విఐపిలు బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వంటశాల స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అటు తర్వాత జేఈవో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, భక్తులకు సౌకర్యవంతంగా క్యూలైన్లు, వసతి షెల్టర్లు, సూచిక బోర్డులు, తాగునీటి సౌకర్యం, తదితర ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. రథం తిరిగే వీధులను, ముఖ్యంగా మాడ వీధుల్లో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా కటౌట్లు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని విభాగాల సిబ్బందిని డిప్యూటేషన్ పై నియమించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలుగకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు, నిపుణులైన వైద్య సిబ్బంది, మందులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా నిరంతరాయంగా శ్రీరామనామం ప్రసారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు 10 రోజులపాటు ప్రచార రథాల ద్వారా పరిసర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, బ్రహ్మోత్సవాల కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించడానికి విరివిగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయడానికి అవసరమైన కౌంటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని భద్రత, పార్కింగ్ ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల వాహన సేవలను భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డి స్క్రీన్ లు ఏర్పాటు చేయాలని, హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనము ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు హిందూ ధర్మ ప్రచార పరిషత్ భజన బృందాలచే ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉండాలని, అలాగే కల్యాణోత్సవం రోజున చక్కటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిమిట్ట ఆలయ పునఃనిర్మాణానికి కృషి చేసిన శ్రీ వావికొలను సుబ్బారావు రచించిన కీర్తనలను ముద్రించి, పుస్తకాలను భక్తులకు పంపిణీ చేయాలన్నారు. టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సిఈ శ్రీ టి.వి.సత్యనారాయణ, ఎస్ఇలు శ్రీ మనోహర్, శ్రీ నరసింహమూర్తి, ఎస్ఇ (ఎలక్ట్రికల్) శ్రీ వెంకటేశ్వర్లు, సిపిఆర్ఓ డా. టి.రవి, సీఎంవో డా.కుసుమ కుమారి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి శ్రీ డా. సునీల్, డిపిపి ప్రత్యేక అధికారి శ్రీ రఘునాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయడమైనది

# తలుపులమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు పరిశీలన**





**తుని, ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ బుధవారం తుని మండలం, లోవలో వేంచేసియున్న శ్రీ తలుపులమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలతో కలిసి అమ్మవారి ఆలయానికి చేరుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు ఈఓ విశ్వనాథరాజు స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ వేద పండితులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు ఆశీర్వచనం అందించారు. దర్శనం అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన తలుపులమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లోవ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవాదాయ శాఖ, స్థానిక ఎమ్మెల్యే నిధులు రూ. 11 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం రాజగోపురం,మెట్ల దారి ల నిర్మాణం తో పాటు వృద్ధుల సౌకర్యార్థం ఎస్కలేటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు తెలిపారు. నిధుల కొరత లేనందున, పనుల్లో వేగం పెంచి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల బాబు, రాజమహేంద్రవరం, కొత్తపేట జనసేన ఇంచార్జ్ లు అనుశ్రీ సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, జనసేన నాయకులు నల్లం వాసు, కత్తిపూడి బాబీ, దండెం రామకృష్ణ, జనసేన వీర మహిళ దీనా, లోవరాజు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరు విధిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్



తిరుమలగిరి **ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** బుధవారం జరిగిన వీడియో (వెబ్ఎక్స్ )కాన్ఫరెన్స్ మీటింగులో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ, రెవెన్యూ, మండల పరిషత్ మరియు సహకార సంఘం జిల్లా, మండల ,గ్రామ అధికారులు అందరూ హాజరు కావడం జరిగినది ఈ మీటింగ్ నందు ముఖ్యంగా లొూ+=×ూూాజఖ (తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ )గురించి తెలుపుతూ, అందరూ అధికారులు త్వరితగతిన సూర్యాపేట జిల్లాలోని ప్రతి కుటుంబంలోని భూమి పట్టాపాస్ బుక్ కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ ( ఫార్మర్ ఐడి ) నమోదు చేసుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినైనది. రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) ఎందుకు చేసుకోవాలి కేంద్ర-రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చు.కేంద్ర ప్రభుత్వ పథకాల సహాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరి. రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు అయి పారదర్శకత పెరుగుతుంది. బీమా, సబ్సిడీలు, రుణాలు మరియు ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయి.ఒకే ఐడీతో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుంది. భవిష్యత్ పథకాల ప్రయోజనాలు సులభం. స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయి. రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) కు అవసరమైనపత్రాలు ఆధార్ కార్డు నంబర్ భూమి పాస్బుక్ నంబర్ ఆధార్కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్ తప్పనిసరిగా అవసరం. రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) ఎక్కడ చేపించుకోవాలి? ఇప్పుడు మీదగ్గర లోని అన్నిమీ-సేవ కేంద్రాల్లోలి నమోదు చేసుకునే అవకాశం కల్పించబడినది. రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణాధికారి (ూజుూ) వద్ద నమోదు చేసుకోవచ్చు. ఇట్టి రైతు రిజిస్ట్రీ నమోదు 100% పూర్తి చేయుటకు రేపటినుండి అనగా 19.02.26 నుండి 23.02.26 వరకు షెడ్యూల్ను ఇస్తూ మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒకరోజు వ్యవసాయ శాఖ మరియు ఇతర శాఖ అధికారులు అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో రైతు రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను చేస్తారు. అలాగే గ్రామంలో అందుబాటులో లేని రైతులు, వారు నివాసం ఉంటున్న ఇతర ప్రాంతాల్లోని ఏదైనా మీ సేవకు వెళ్లి ఈ ఫార్మర్ రిజిస్ట్రీ ను నమోదు చేసుకోవచ్చు. భవిష్యత్తులో అన్ని రాష్ట్ర కేంద్ర పథకాలు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి మీదనే ఆధారపడి ఇవ్వడం జరుగుతుంది అలాగే పంట రుణాలు, పత్తి కొనుగోలు, వరిపంట కొనుగోలు మరియు వ్యవసాయ శాఖ ఆధారిత పథకాలు అన్ని కూడా ఈ రైతు రిజిస్ట్రీ ఐడి ఆధారంగానే అమలు చేస్తారని రైతులందరూ గమనించగలరు. ఈ కాన్ఫరెన్స్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ వితరణ





**తిరుమలగిరి ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటీ లోని 13 వార్డు లో గల ప్రాథమిక పాఠశాలలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ ను అందజేయజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛమైన నీరు త్రాగడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య ఉపాధ్యాయులు ఉపేందర్ నాగమ్మ మరియు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్ గిలకత్తుల వెంకన్న గౌడ్ మండల నాయకులు గంట లక్ష్మణ్ గంట సాల్మన్ గంట సంపత్ ఉదయ్ నరేందర్ వరుణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పై పత్తి రైతుల ధర్నా



**ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** కోటపల్లి మండలం పారుపల్లి సమీపంలో ఉన్న నవదుర్గ సీసీఐ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఈ నెల20 వరకు పత్తి కొనుగోలు చేస్తామని ప్రకటించినా పత్తి కొనుగోళ్లు జరగకపోవడంతో రోడ్డుపై ధర్నా చేశారు... కపాస్ కిసాన్ యాప్లో స్లాట్ బుక్ చేసిన కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# తక్షణమే రోడ్డు పరిశుభ్రం చేపించిన సర్పంచ్



**ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** ఇందారం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదానికి జరిగిన స్థలంలో రక్తపు మరకలు దుర్వాసన రాకుంటా ఉండాలని ఇలాంటి క్రిములు వ్యాపించకుండా తక్షణమే అక్కడ ఉండి గ్రామ సర్పంచ్ ఫయాజ్ పారిశుద్ధ్యం చేపించి బ్లీచింగ్ పౌడర్ ఫినాయిల్ లతో వాటర్ స్ప్రేయింగ్ చేపించి మరి పరిశుభ్రం చేపించినారు సర్పంచ్ ఫయాజ్ మాట్లాడుతూ గ్రామం ఎప్పుడు కూడా శుభ్రంగా పరిశుభ్రంగా ఉండాలని రహదారిపై వెళ్తున్న వారికి ఎవరికీ కూడా ఇబ్బంది కలగకుండా ఉండాలని శుభ్రం చేపించానని ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్కటరి శివ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిఎండి వాజిద్ గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ సాగర్



శేరిలింగంపల్లి **ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరఫునకౌన్సిలర్గా గెలుపొందిన ఎం.డి.వాజిద్ అన్నని హఫీజ్పేటలో వాళ్ళ ఇంట్లో మర్యాదపూర్వకంగాకలిసి కలిసి అభినందనలు తెలిపిన రవీందర్ సాగర్ మాట్లాడుతూ వాజిద్అన్న విజయం సదాశివపేట పట్టణ అభివృద్ధికి నూతనదిశానిర్దేశం అవుతుందని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా, ప్రజాసేవలో ముందుకు సాగాలనితెలియ జేస్తున్నానుఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...

# ఉపాధి హామీ పనులు నేటి నుండి సామాజిక తనిఖీ



చారకొండ, **ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(2025-2026) లో జరిగిన పనులపై 4వ విడత సామాజిక తనిఖీ చారకొండ మండలంలోని గ్రామాలలో ఈరోజు నుండి తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఏపీవో లక్ష్మయ్య తెలిపారు.బుధవారం చారకొండ మండలం మానవ వనరుల కేంద్రం(ఎమ్మార్సీ) భవనంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై, ఉపాధి హామీ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,సామాజిక తనిఖీ బృందంతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎస్ఆర్పి రమేష్ పాల్గొని సామాజిక తనకిపై చర్చించడం జరిగింది. సామాజిక తనిఖీ బృందం గ్రామాలలో గ్రామపంచాయతీ రికార్డులు,మాస్టర్ రోల్స్, చెల్లింపుల వివరాలపై తనికి నిర్వహిస్తారు.కూలీలు చేసిన పనులను అడిగి తెలుసుకుని,వేతనాలు,పనుల వివరాలను తనిఖీ బృందం అడిగి తెలుసుకుంటారని డిఆర్పి రమేష్ తెలిపారు.కనుక గ్రామాలలో కూలీలు సామాజిక తనిఖీ కి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న సీఐ రఘువీరా రెడ్డి



చారకొండ **ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** చారకొండ మండల పరిధిలోని శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి ని వెల్దండ సీఐ రఘువీరారెడ్డి, స్థానిక ఎస్సై పి వీరబాబు లు బుధవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు సీఐ రఘువీర రెడ్డి ని స్థానిక ఎస్సై వీరబాబు కు శాల్వా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో సీఐ రఘువీరారెడ్డి ని మరియు స్థానిక ఎస్సై వీరబాబుని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు, అర్చకులను, మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరం గౌడ్ శిరసనగండ్ల సర్పంచ్ కామెళ్ళ రామస్వామి, కళ్ళ సురేందర్ రెడ్డి పాలకమండలి సభ్యులతో జాతరపై చర్చించారు. పలు సూచనలు చేశారు. ఆలయ ఈవో స్వర్గం ఆంజనేయులు, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మణ్ శర్మతో కలిసి జాతర జరుగు ప్రదేశాన్ని పరిశీలించారు. పోలీస్ శాఖ జాతరకు చేయవలసిన ఏర్పాట్లపై చర్చించారు. జాతర కు సంబందించిన విషయాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా సిఐ రఘువీర రెడ్డి మాట్లాడుతూ శిరసనగండ్ల సీతారామచంద్రస్వామి వారి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మురళి శర్మ, వేణు శర్మ, సీతయ్య శర్మ, ఆనంద్ శర్మ, కోదండయ్య శర్మ, నిరంజన్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# మల్లన్న దర్శనానికి వెళ్తూ ప్రాణాలు విడిచారు

**మంచిర్యాల దంపతులు మృతి**











**ఫిబ్రవరి 18 (హంస కలంన్యూస్):** జైపూర్ మండలంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా దూసుకొచ్చిన బోర్‌వెల్స్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వేలాల మల్లన్న దర్శనానికి వెళ్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం ఖాసీం పల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో మృతి చెందిన వారు మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ సంగమల్లయ్య పల్లెకు చెందిన బెతోజు నారాయణ, బారతమ్మ దంపతులుగా పోలీసులు గుర్తించారు. బుధవారం ఉదయం సీసీసీ నుంచి వేలాల వైపు ద్విచక్ర వాహనంపై బయలుదేరిన వీరు, ఇందారం ఖాసీం పల్లె ఫ్లైఓవర్ పై వెళ్తుండగా అతివేగంగా వచ్చిన బోర్‌వెల్స్ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నారాయణ, బారతమ్మలు నుజ్జునుజ్జై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన అనంతరం లారీ అదుపుతప్పి బోల్తా పడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# కొత్త లుక్‌తో కిక్ ఇచ్చింది

**మిల్కీ బ్యూటీ తమన్నా సౌత్ ఇండియన్ సినిమాలకు కాస్త దూరం జరిగినట్లు అనిపిస్తున్నా ఆమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా ఎప్పుడూ తెలుగు సినిమాల్లో నటిస్తున్నట్లుగానే అనిపిస్తూ ఉంటుంది.**

మిల్కీ బ్యూటీ తమన్నా సౌత్ ఇండియన్ సినిమాలకు కాస్త దూరం జరిగినట్లు అనిపిస్తున్నా ఆమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా ఎప్పుడూ తెలుగు సినిమాల్లో నటిస్తున్నట్లుగానే అనిపిస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె షేర్ చేసే ఫోటోలు, ఆ ఫోటోలను ఆమె ఫ్యాన్స్ షేర్ చేయడం వంటి కారణాల వల్ల ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది. అందుకే తెలుగులో ఆమె సినిమా వచ్చి చాలా రోజులు అయినా కూడా ఆ ఫీలింగ్ అనేది లేదు. అయితే అందమైన ఆమె ఫోటోలను చూసిన సమయంలో మాత్రం స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రాకపోవడం బాధను కలిగిస్తుంది అంటూ కొందరు ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తూ ఉంటారు.





సీనియర్ హీరోలతో కాకుండా యంగ్ స్టార్ హీరోలతోనూ ఆమె సినిమాలు చేయగల సత్తా ఉన్న నటి, అందం ఉన్న బ్యూటీ అనడంలో సందేహం లేదు. మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట జీరో సైజ్ అందంతో మిల్కీ బ్యూటీ తమన్నా ఆ మధ్య ప్రేమ, పెళ్లి అంటూ వార్తలు తెగ వచ్చాయి. కానీ కొన్ని కారణాల వల్ల తమన్నా బ్రేకప్ అయింది. అంతే కాకుండా ఆ బాధ నుంచి బయటకు వచ్చేందుకు తమన్నా ఎక్కువ సినిమాలు, సిరీస్‌లు చేసేందుకు ఆసక్తిగా ఉందంటూ పుకార్లు వచ్చాయి. తమన్నా ఎప్పుడూ ప్రేమ వ్యవహారం గురించి, బ్రేకప్ గురించి మాట్లాడలేదు. కానీ ఆమె ఎప్పటికప్పుడు తన యొక్క పద్దతిని మార్చుకుంటూనే వచ్చింది. ఆ మధ్య తమన్నా కాస్త బరువు పెరిగింది అనే విషయం అందరికీ తెలిసిందే. ఆమె ఫ్యాన్స్‌లో కొందరు ఆ విషయంలో తమన్నా తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు మిల్కీ బ్యూటీ ఫ్యాన్స్ కోరుకున్నట్లు జీరో సైజ్ కి వచ్చింది. గతంతో పోల్చితే రెట్టింపు అందంగా తమన్నా కనిపిస్తుంది అంటూ అభిమానులు ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో తెగ సోషల్ మీడియాలో కామెంట్స్ చేయడం తెలిసిందే. ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? ఐటెం సాంగ్స్‌తో అదరగొడుతున్న తమన్నా ఇప్పుడు తమన్నా తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి స్టైలిష్ డిజైనర్ ఔట్ ఫిట్‌ను ధరించి, లూజ్ హెయిర్ స్టైల్ తో అల్ట్రా మోడ్రన్ ఫోజ్‌లు ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది నిజంగానే తమన్నా ఫోటో షూట్ అయ్యి ఉంటుందా లేదంటే ఏఐ ద్వారా క్రియేట్ చేసి ఉంటారా అంటూ కొందరు అనుమానించేంతగా తమన్నా ఇందులో అందంగా కనిపిస్తుంది. ఈ మధ్య కాలంలో వెండి తెరపై ఈమె ఐటెం సాంగ్స్ చేస్తూ చాలా అందంగా కనిపించింది. ఇప్పుడు ఈ ఫోటోల్లో అంతకు మించిన అందం ఉంది అంటూ తమన్నాను అభిమానులతో పాటు అంతా కూడా ఆకాశానికి ఎత్తుతున్నారు. సాధారణంగా హీరోయిన్స్ ఒక వయసు వచ్చిన తర్వాత అందం తగ్గుతారు. కానీ తమన్నా విషయంలో అది రివర్స్ అయినట్లుగా ఉంది. తమన్నా అందం ఖచ్చితంగా చాలా పెరిగిందని కామెంట్స్ వస్తున్నాయి మరో రిటైర్మెంట్ నటిని తెస్తున్నాడా? బాలీవుడ్‌లో వరుసగా నాలుగు సినిమాలు టాప్ లెస్, క్లీ వేజ్ షో చేస్తూ మిల్కీ బ్యూటీ తమన్నా షేర్ చేసిన ఈ ఫోటోలు చాలా స్పెషల్ అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తమన్నా బరువు తగ్గడంతో పాటు, గతంలో మాదిరిగా చాలా అట్రాక్టివ్ మేకోవర్ తో కనిపిస్తోంది అంటూ అంతా కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే లుక్ లో మిల్కీ బ్యూటీ తమన్నా షేర్ చేసిన ఈ ఫోటోలను చాలా మంది షేర్ చేస్తున్నారు. తమన్నా షేర్ చేసిన కొన్ని గంటల్లోనే లక్షకు పైగా లైక్స్ వచ్చాయి. అంతే కాకుండా వేలాది మంది ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ చేశారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుసగా నాలుగు సినిమాలు చేస్తున్న తమన్నా త్వరలోనే తెలుగులోనూ ఒక సినిమాను చేసే అవకాశాలు ఉన్నాయి. లేడీ ఓరియంటెడ్ కథలు వరుసగా వస్తున్నప్పటికీ మంచి కథ కోసం తమన్నా వెయిట్ చేస్తున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు.

# బాలీవుడ్ కు వెళ్లడానికి కారణమదే!

**కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు.**



కీర్తి సురేష్.. సౌత్ స్టార్ హీరోయిన్ గా వరుస పెట్టి సినిమాలు చేసిన అమ్మడు ఓ వైపు హీరోయిన్ గా కమర్షియల్ మూవీస్ చేస్తూనే మరోవైపు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో కూడా ఆడియన్స్ ను మెప్పిస్తూ వస్తున్నారు. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు. పెళ్లి తర్వాత స్లో అయిన కీర్తి బండి మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట అయితే కీర్తి చెప్పడమైతే చెప్పారు కానీ పెళ్లి తర్వాత అమ్మడు కొత్త సినిమా సైన్ చేయడానికి చాలానే టైమ్ తీసుకున్నారు. కీర్తి ఆల్రెడీ పెళ్లికి ముందు కమిట్ అయిన సినిమాలు రిలీజ్ అవుతున్నాయి తప్పించి ఇంతకుముందులా వరుస పెట్టి సినిమాలనైతే లైన్ లో పెట్టడం లేదు. రీసెంట్ గా మిస్కిన్ తో కలిసి చేయబోయే సినిమాను తప్పించి మరో సినిమాను అనౌన్స్ చేయలేదు కీర్తి. ఇంకా చాలా జర్నీ చేయాలి దీంతో కీర్తి కెరీర్ లో స్పీడు తగ్గించారా లేక పెళ్లి తర్వాత అమ్మడికి అవకాశాలు రావడం లేదా అనుమానాలు అందరిలోనూ ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినిమాల గురించి, నెక్స్ట్ చేయబోయే మూవీస్ గురించి మాట్లాడారు కీర్తి సురేష్. ఇండస్ట్రీలో తాను ఇంకా చాలా జర్నీ చేయాల్సి ఉందని, అందుకే తొందరపడి సినిమాలు చేయడం లేదని తెలిపారు. ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? కొత్త జర్నీని ఆస్వాదిస్తున్నా ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనా ప్రాధాన్యమున్న సినిమాలు చేసేలా కెరీర్ ను ప్లాన్ చేసుకుంటున్నానని, బాలీవుడ్ లో చేసిన బేబీ జాన్ తన కెరీర్లోనే కొత్త ఛాప్టర్ అని, తనను ఛాలెంజ్ చేసే క్యారెక్టర్లు, కొత్త కథల కోసం మాత్రమే తాను బాలీవుడ్ కు వెళ్లానని, అక్కడ వర్క్, కల్చర్ చాలా కొత్తగా ఉన్నాయని, అవన్నీ తెలుసుకుంటూ కెరీర్లో కొత్త విషయాలను నేర్చుకుంటున్నానని, ఈ జర్నీని చాలా ఎంజాయ్ చేస్తున్నా అని కీర్తి పేర్కొన్నారు.

# మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట

**సినిమా ఇండస్ట్రీలో అత్యంత కీలకమైన వారు నిర్మాతలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. నిర్మాత అనేవాడు లేకుంటే ఖచ్చితంగా ఇండస్ట్రీ అనేదే ఉండదు.**

సినిమా ఇండస్ట్రీలో అత్యంత కీలకమైన వారు నిర్మాతలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. నిర్మాత అనేవాడు లేకుంటే ఖచ్చితంగా ఇండస్ట్రీ అనేదే ఉండదు. హీరోలు ఒకరు కాకుంటే మరొకరు ఉంటారు. కానీ నిర్మాత మాత్రం కచ్చితంగా ఉండాలి. దర్శకుల కంటే ముఖ్యంగా నిర్మాతలకు ప్రధాన స్థానం ఇండస్ట్రీలో ఇవ్వాలి. కానీ ఇండస్ట్రీలో నిర్మాతకు సముచిత న్యాయం, గౌరవం దక్కడం లేదు. నిర్మాతలు కేవలం డబ్బు ఇచ్చే మిషన్ మాదిరిగా మారి పోయాడు. పైగా ఎవరికి ఎంత కావాలంటే అంత తీసుకోవడం మామూలు అయింది. ముఖ్యంగా హీరోలు, దర్శకులు తమ పారితోషికం కాకుండా తమ పరివారం అంటే డ్రైవర్, వంట వాడు, మేకప్ ఆర్టిస్ట్, మేనేజర్, హెల్పర్స్, బాడీ గార్డ్స్ ఇలా ఎంతో మందికి నిర్మాత చేత డబ్బులు ఇప్పిస్తున్నారు. హీరోలు తమ వ్యక్తిగత సిబ్బందికి నిర్మాతతో జీతం ఇప్పించడంపై ఇప్పుడు వ్యతిరేకత వచ్చింది. ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్.. ఇటీవల బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... స్టార్ హీరోలకు నిర్మాతలు పారితోషికం ఇవ్వడం సరే కానీ, వారి స్టాఫ్ కి కూడా జీతం ఇవ్వాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించాడు. హీరోలు వారి స్టార్‌డం అనుసారంగా పారితోషికం అందుకోవచ్చు. కానీ వారి స్టాఫ్ కి ఎందుకు జీతాలు నిర్మాత ఇవ్వాలంటూ ప్రశ్నించడంతో ఇండస్ట్రీ మొత్తం చర్చనీయాంశం అయింది. స్టార్ల ఆధిపత్యం కొనసాగడం మంచిదే, వారి వల్లే సినిమాలకు ప్రేక్షకులు వస్తున్నారు. అంత మాత్రాన వారు ఏం చెబితే అదే అన్నట్లుగా సాగాల్సిన అవసరం లేదు అన్నట్లుగా అమీర్ ఖాన్ తన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఈ విషయం గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. కేవలం బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ సినిమా ఇండస్ట్రీలోనూ ఇది జరుగుతుంది. కనుక మార్పు అంతటా రావాలని డిమాండ్ చేస్తున్నారు. %ూశ్రీంశీ =ఞుం% – మరో రిటైర్మెంట్ నటిని తెస్తున్నాడా? హర్ష వర్ధన్ రాణే సోషల్ మీడియాలో.. అమీర్ ఖాన్ వ్యాఖ్యలను ఆదర్శంగా తీసుకుని, ఇండస్ట్రీలో మార్పు అవసరం అని భావించి నటుడు హర్షవర్ధన్ రాణే స్పందించాడు. తన స్టాఫ్ ఖర్చులను తానే భరిస్తాను అంటూ ముందుకు వచ్చి మరీ ప్రకటించాడు. హీరోల, హీరోయిన్స్ స్టాఫ్ ఖర్చులను తగ్గించడం కాకుండా మొత్తం లేకుండా చూడటం వల్ల నిర్మాత ఖచ్చితంగా పెద్ద రిలాక్స్ ఫీల్ అవుతాడు అని ఆయన కూడా అభిప్రాయం వ్యక్తం చేశాడు. సోషల్ మీడియా ద్వారా హర్ష వర్ధన్ రాణే ఈ విషయాన్ని గురించి ప్రకటించాడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ విషయమై లోతుగా చర్చ జరుగుతున్న సమయంలో ఈయన నుంచి వచ్చిన ప్రకటన అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. హర్ష వర్ధన్ రాణే నిర్ణయాన్ని చాలా మంది సమర్థిస్తున్నారు. ఇండస్ట్రీలో స్టార్స్ అంతా కూడా ముందు ముందు ఇదే నిర్ణయాన్ని తీసుకోవాలని సగటు సినీ ప్రేమికుడు కోరుకుంటున్నాడు. %ూశ్రీంశీ =ఞుం% – మూడు నెలలిస్తే ప్రభాస్ తో ముగింపే! సినిమా నిర్మాతలకు పెద్ద ఊరట సినిమాకు ఏది అవసరం అవుతుందో అది మాత్రమే నిర్మాత ఖర్చు చేయాలి. అలా చేసినప్పుడు మాత్రమే సినిమా బతుకుతుంది, నిర్మాత బతుకుతాడు. అనవసర ఖర్చులను నిర్మాత భరించడం ద్వారా బడ్జెట్ దాదాపుగా 25 శాతం ఎక్కువ అవుతుంది. తద్వారా సినిమా విఫలం అయితే నిర్మాత చాలా పెద్ద నష్టం చవిచూడాల్సి వస్తుంది. అందుకే స్టార్స్ డ్రైవర్స్, పర్సనల్ అసిస్టెంట్స్ జీతాలను నిర్మాతలు భరించకూడదు అంటూ ఇండస్ట్రీలో చాలా కాలం నుంచి చర్చ జరుగుతోంది. ఇప్పుడు అమీర్ ఖాన్ ఈ పాయింట్ లేవనెత్తడంతో చర్చనీయాంశం అవుతుంది. దేశం మొత్తం ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. కనుక నిర్మాతలు అన్ని చోట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి ఏడాది కొత్త నిర్మాతలు వస్తుంటే, పాత నిర్మాతలు కనుమరుగు అవుతున్నారు. వారు ఆర్థికంగా చితికి పోవడం వల్లే కనుమరుగు అవుతున్నారు. ఇలాంటి చిన్న నిర్ణయాలు తీసుకోవడం ద్వారా నిర్మాతలకు పెద్ద ఊరట లభిస్తుంది అనేది విశ్లేషకుల మాట.




# మూడు నెలలిస్తే ప్రభాస్ తో ముగింపే!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఫౌజీ', 'రాజాసాబ్' చిత్రాల షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఫౌజీ', 'రాజాసాబ్' చిత్రాల షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రెండు సినిమాలకు ఏక కాలంలో డేట్లు కేటాయించి ముగిస్తున్నాడు. 'రాజాసాబ్' మరో నెల రోజుల్లో చిత్రీకరణ పూర్తి కానుంది. అటుపై ఆ సినిమాకు సంబంధించి ప్రభాస్ పెద్దగా స్ట్రెయిన్ అవ్వాల్సిన పనిలేదు. అనంతరం 'స్పిరిట్' కూడా మొదలు పెట్టాలని ప్లాన్ చేసుకుంటున్నాడు. ఇప్పటికే డేట్లు కూడా కేటాయించారు. ఇది మొదలయ్యే లోపు షూటింగ్ కూడా ఓ కొలిక్కి వస్తుంది. అనంతరం కూడా మొదలు పెట్టాలని డార్లింగ్ ప్లాన్ చేసుకుంటున్నాడు. మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట యంగ్ డైరెక్టర్ సిద్దంగా: మరి యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మకి ప్రభాస్ ఇచ్చిన మాట సంగతేంటి? అంటే స్పిరిట్ మధ్యలో ప్రశాంత్ వర్మ దూరేలా కనిపిస్తున్నాడు. ఈప్రాజెక్ట్ ను కన్నడ నిర్మాణ సంస్థ హోంబలే ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్తో నిర్మించడానికి రెడీ అవుతుంది. దీనిలో భాగంగా ఇప్పటికే ప్రశాంత్ వర్మ ప్రీ విజువలైజేషన్ పనులు పూర్తి చేసాడు. సినిమాలో వచ్చే ప్రతీ షాట్ ని డిజైన్ చేసి రెడీగా పెట్టుకున్నాడు. ప్రభాస్ ఎప్పుడు వస్తే అప్పుడు పట్టాలెక్కిం చాలని ఎదురు చూస్తున్నాడు. షూటింగ్ కి సంబంధించి ప్రభాస్ నుంచి కూడా ఎక్కువగా డేట్లు అవసరం లేనట్లే కనిపిస్తుంది. %ూశ్రీంశీ =ఞుం% – ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? అదే జరిగితే ఒప్పందం రద్దు: కేవలం మూడు నెలలు ఇస్తే షూట్ పూర్తి చేసే ప్రణాళిక తన వద్ద సిద్దంగా ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో %-%స్పిరిట్%-% తో పాటు తన సినిమాను కూడా పట్టాలెక్కించాలనే ప్రపోజల్ ని డార్లింగ్ వద్దకు తీసుకెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. ప్రభాస్ ఒకే చేస్తే గనుక వచ్చే ఏడాదే మొదలు పెట్టే అవకాశం ఉంటుంది. కానీ అందుకు ఛాన్సెస్ చాలా తక్కువగానే ఉన్నాయి. ఎందుకంటే %-%స్పిరిట్%-% మొదలైన నాటి నుంచి మరో సినిమా షూటింగ్ చేయకూడదు అన్నది సందీప్ రెడ్డి వంగా కండీషన్. ఆ ప్రకారమే ఇద్దరి మధ్య ఒప్పందం జరిగింది. %ూశ్రీంశీ =ఞుం% – మరో రిటైర్మెంట్ నటిని తెస్తున్నాడా? రాజీపడే టైపు కాదు: మళ్లీ ఇప్పుడా బాండ్ ని ప్రభాస్ బ్రేక్ చేస్తే కథ మరోలా ఉంటుంది. సందీప్ రెడ్డి ఎంత మాత్రం రాజీ పడే టైపు కాదు. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలతోనే తానేంటో పాన్ ఇండియాకి చూపించాడు. స్టార్ హీరోలే అతడితో సినిమాలు చేయడానికి క్యూలో ఉన్నారు. స్పిరిట్ స్టోరీ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రభాస్ కోసమే కొన్ని నెలలుగా ఎదురు చూస్తున్నాడు. మధ్యలో మరో సినిమా చేసే అవకాశం ఉన్నా? డిస్టర్బ్ కాకుడదని ఇంకొన్ని నెలలైనా ఎదురు చూసేలా ఉన్నాడు. అలాంటి డైరెక్టర్ మధ్యలోకి ప్రశాంత్ వర్మ వస్తానంటే? ఊరుకుంటాడా!



# కన్ఫమ్.. ప్యారడైజ్ వాయిదా!

**ఈ ఏడాది మార్చి చివరి వారానికి టాలీవుడ్ నుంచి రెండు క్రేజీ మూవీస్ బాక్సాఫీస్ పోరుకు సిద్ధమైన సంగతి తెలిసిందే.**



ప్యారడైజ్ వాయిదా!ఈ ఏడాది మార్చి చివరి వారానికి టాలీవుడ్ నుంచి రెండు క్రేజీ మూవీస్ బాక్సాఫీస్ పోరుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మూవీ పెద్దితో పాటు నేచురల్ స్టార్ నాని సినిమా ది ప్యారడైజ్ ఆ వీకెండ్‌ను రిలీజ్ కోసం ఎంచుకున్నాయి. వీటిలో ఏదో ఒకటి రేసు నుంచి తప్పుకుంటుందనే ప్రచారం సాగినా.. రెండు చిత్ర బృందాలూ ఆ డేట్‌కే కట్టుబడి ప్రోమోలు రిలీజ్ చేస్తూ వచ్చాయి. ఈ మధ్య కూడా పెద్ది, ది ప్యారడైజ్ టీమ్స్ కొత్త పోస్టర్లు రిలీజ్ చేసి వాటి మీద విడుదల తేదీలను ప్రకటించాయి.కానీ ఇప్పుడు నాని మూవీ రేసు నుంచి తప్పుకోనున్నట్లు వెల్లడైంది. స్వయంగా నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ది ప్యారడైజ్ మూవీకి సంబంధించి సగమే చిత్రీకరణ పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటిదాకా 60 రోజుల షూట్ జరిగినట్లు ఆయన వెల్లడించారు.ఇంకా ది ప్యారడైజ్‌కు సంబంధించి 60 రోజుల చిత్రీకరణ మిగిలి ఉందని సుధాకర్ చెరుకూరి ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఆల్రెడీ జనవరిలో వారం రోజులు గడిచిపోయాయి. ఇక్కడి నుంచి 60 రోజుల చిత్రీకరణ అంటే.. మార్చి 26న సినిమాను రిలీజ్ చేయడం అసాధ్యమే. ఐతే ఆ డేట్ నుంచి వాయిదా పడడం పక్కా అయినప్పటికీ.. వేసవి సీజన్‌ను మాత్రం వదిలపెట్టబోమని సుధాకర్ సంకేతాలు ఇచ్చారు. సమ్మర్లోనే మంచి డేట్ చూసి ఈ సినిమాను రిలీజ్ చేస్తామన్నారు. మొత్తానికి చరణ్‌తో నాని బాక్సాఫీస్ పోరు ఉండదని తేలిపోయింది.ఇక రామ్ చరణ్ సినిమా అయినా చెప్పిన డేట్‌కు వస్తుందా రాదా అన్నదే తేలాల్సి ఉంది. తాజాగా ఏఆర్ రెహమాన్ పుట్టిన రోజు సందర్భంగా విషెస్ చెబుతూ రిలీజ్ చేసిన పోస్టర్లో మార్చి 27నే పెద్ది వస్తుందని మేకర్స్ కన్ఫమ్ చేశారు. ఐతే పాన్ ఇండియా స్థాయిలో భారీగా రిలీజ్ చేయాల్సిన సినిమాకు ఈ నెలాఖరులోపు షూట్ పూర్తి చేస్తేనే ఆ డేట్‌ను అందుకోవడం సాధ్యమవుతుంది. లేదంటే పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లు పూర్తి చేసి మార్చి నెలాఖర్లో రిలీజ్ చేయడం కష్టమవుతుంది.